www.siridaily.com
RNI TG TEL/ 26/A0381
# సిరి
People's Voice వార్తపత్రిక
బుధవారం
సెప్టెంబర్-30-2026
సంపుటి (Volume) : 2
సంచిక (Issue) 271
పేజీలు : 5

## దసరాలోపు డివిజన్ పూర్తిస్థాయిలో ఏర్పాటు చేయాలి

- లేని పక్షంలో కొట్లట తప్పదు
- రామాయంపేట డివిజన్‌ను ఎందుకు కొనసాగించడం లేదు?
- కాంగ్రెస్ ప్రభుత్వం చేతగాని తనంతోనే డివిజన్ సమస్య మళ్ళీ మొదటికి వచ్చింది
- మా హాయంలోనే రెవెన్యూ డివిజన్ తెచ్చాం
- దసరా తర్వాత మలి విడత ఉద్యమం
- మాజీ డిప్యూటీ స్పీకర్ పద్మా దేవేందర్‌రెడ్డి

3








## ఉద్రిక్తతకు దారి తీసిన యువకుడి ఆత్మహత్య!

పోలీసుల వేధింపులతోనే ఆత్మహత్య చేసుకున్నాడని బంధువుల ఆరోపణ

న్యాయం చేయాలంటూ జాతీయ రహదారిపై బైఠాయింపు

ఆందోళనకు మద్దతుగా ఎమ్మెల్యేలు చింత ప్రభాకర్, మాణిక్ రావు

3

సంగారెడ్డి జిల్లా కోహిర్ మండలం బిలాల్‌పూర్ గ్రామానికి చెందిన బీఆర్ఎస్ కార్యకర్త గూళ్ల శేఖర్ ఆత్మహత్య ఘటన జహీరాబాద్‌లో ఉద్రిక్తతకు దారితీసింది. ఓ బంగారు ఆభరణాల చోరీ కేసు విచారణలో భాగంగా పోలీసులు శేఖర్‌ను అదుపులోకి తీసుకున్నారని, విచారణ పేరుతో పోలీసులు కొట్టడంతో తీవ్ర మనస్తాపానికి గురై ఆత్మహత్యకు పాల్పడ్డాడని కుటుంబ సభ్యులు, బంధువులు ఆరోపించారు. శేఖర్ మృతితో బిలాల్‌పూర్‌లో విషాదఛాయలు అలుముకున్నాయి. పోలీసుల వేధింపులపై సమగ్ర విచారణ జరిపి, బాధ్యులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తూ కుటుంబ సభ్యులు, బంధువులు జహీరాబాద్‌లో ఆందోళనకు దిగారు. జాతీయ రహదారిపై బైఠాయించడంతో కొంతసేపు ఉద్రిక్త పరిస్థితి నెలకొంది. ఆందోళనకు మద్దతుగా బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు చింత ప్రభాకర్, మాణిక్‌రావు పాల్గొన్నారు. శేఖర్ కుటుంబానికి న్యాయం చేయాలని, ఘటనపై పూర్తిస్థాయి విచారణ చేపట్టాలని వారు డిమాండ్ చేశారు. పోలీసులపై వచ్చిన ఆరోపణలు నిజమైతే బాధ్యులపై చర్యలు తీసుకోవాలని కోరారు.

- జహీరాబాద్, సెప్టెంబర్ 29 (సిరి న్యూస్)

## కొత్తది నిర్మించారు పాతది వదిలేశారు!

**కోట్లతో కొత్త ఆసుపత్రి.. కూల్చని పాత భవనం**

- హత్నూర మండలం దౌల్తాబాద్ ప్రభుత్వ ఆసుపత్రిలో వింత పరిస్థితి
- కోట్లాది రూపాయల ప్రజాధనంతో కొత్త భవనం నిర్మాణం పూర్తి
- శిథిలావస్థలోనే దర్శనమిస్తున్న పాత ఆసుపత్రి భవనం
- తలుపులు, కిటికీలు ఊడదీసి ప్రమాదకరంగా వదిలేసిన వైనం

5






## జేఎన్‌టీయూలో ర్యాగింగ్ కలకలం

- జూనియర్ విద్యార్థిపై సీనియర్ల దాడి
- మెడకు తీవ్రగాయం.., ఆసుపత్రికి తరలింపు
- ప్రిన్సిపాల్ తీరుపై విద్యార్థుల ఆగ్రహం
- జాతీయ రహదారిపై రాస్తారోకో
- సీఐ, ప్రిన్సిపాల్‌లు నచ్చజెప్పడంతో ఆందోళన విరమణ
- ఇద్దరు సీనియర్ విద్యార్థుల సస్పెండ్

4





ర్యాగింగ్‌ను అరికట్టేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటున్నా, విద్యాసంస్థల్లో అవగాహన కల్పిస్తున్నా అక్కడక్కడ ఇంకా విద్యార్థులను వెంటాడుతూనే ఉంది. యూనివర్శిటీ స్థాయిలోనే ఈ మధ్య కాలంలో సీనియర్స్ జూనియర్స్‌ను ర్యాగింగ్ చేయడం అలవాటుగా మారిపోయింది. ర్యాగింగ్‌పై కఠిన చర్యలున్నప్పటికిని విద్యార్థుల్లో మార్పు రావడంలేదు. సంగారెడ్డి జిల్లా చౌటకూరు మండలం సుల్తాన్‌పూర్ జేఎన్‌టీయూ కళాశాలలో సోమవారం ఈఈఈ ద్వితీయ సంవత్సరం చదువుతున్న రుత్వీక్ అనే విద్యార్థిని ర్యాగింగ్ పేరుతో జేఎన్‌టీయూ కళాశాలలో నాల్గవ సంవత్సరం చదువుతున్న కార్తీక్, మహాదేవ్‌తేజ్‌లు దాడి చేసి తీవ్రంగా గాయపరిచారు. ఒక దశలో ఆ విద్యార్థి గొంతు వద్ద ఏర్పడిన గాయం కారణంగా ఊపిరిపీల్చుకోవడం కూడా ఇబ్బందిగా మారింది. వెంటనే అంబులెన్స్‌లో సంగారెడ్డి ఆసుపత్రికి తరలించడంతో ప్రాణాపాయం నుంచి తప్పించుకోగలిగారని ప్రత్యక్ష సాక్షులు చెబుతున్నారు. - జోగిపేట, సెప్టెంబర్ 29, (సిరి న్యూస్):









# ఉద్యోగం నుంచి ఉద్యమం వరకు!

## ఇంతింతై అన్నట్లు జెల్ల సుధాకర్ సేవా ప్రస్థానం

- సామాజిక న్యాయం, ప్రజా ఉద్యమాల్లో అలుపెరగని పోరాటం
- జహీరాబాద్ డీసీటీవోగా ప్రభుత్వ బాధ్యతలు నిర్వర్తిస్తున్న సుధాకర్
- 1987లో కల్వేర్ రెవెన్యూ శాఖలో మొదలైన ఉద్యోగ ప్రయాణం
- 1993లో వాణిజ్య పన్నుల శాఖలోకి అడుగు.. డీసీటీవో స్థాయికి ఎదిగిన వైనం
- టీఎన్జీవో మెదక్ జిల్లా కార్యదర్శిగా ఉద్యోగుల హక్కులపై గళం
- తెలంగాణ ఉద్యమంలో ప్రొఫెసర్ కోదండరాం నేతృత్వంలో క్రియాశీలక పాత్ర
- తెలంగాణ జేఏసీ మెదక్ జిల్లా కన్వీనర్‌గా ప్రజా ఉద్యమాల సమన్వయం
- పాతికేళ్లుగా దళిత, బహుజన హక్కులు, సామాజిక న్యాయం కోసం నిరంతర కృషి
- ఉద్యోగులకు, సమాజ సేవకులకు నిలువెత్తు స్ఫూర్తిగా సుధాకర్ జీవన గమనం

ప్రత్యేక ప్రతినిధి, సిరి న్యూస్:

ప్రభుత్వ ఉద్యోగిగా బాధ్యతాయుతమైన సేవలందిస్తూనే.. మరోవైపు ఉద్యోగ హక్కుల పోరాటాలు, చారిత్రక తెలంగాణ మలిదశ ఉద్యమం, అణగారిన వర్గాల సామాజిక న్యాయ పోరాటాల్లో నిరంతరం ముందు వరుసలో నిలిచిన ప్రజానేత జెల్ల సుధాకర్. నాలుగు దశాబ్దాల క్రితం ఒక సాధారణ ఉద్యోగిగా ప్రస్థానం ప్రారంభించి, నేడు జహీరాబాద్‌లో డిప్యూటీ కమర్షియల్ టాక్స్ ఆఫీసర్‌గా ప్రజలకు సేవలందిస్తున్నారు. ప్రభుత్వ విధులకే పరిమితం కాకుండా ప్రజా క్షేత్రంలో అలుపెరగని ఉద్యమకారుడిగా, సామాజిక సేవకుడిగా ఆయన వేసిన ముద్ర విలక్షణమైనది.



### రెవెన్యూ నుంచి వాణిజ్య పన్నుల శాఖ వరకు..

జెల్ల సుధాకర్ ఉద్యోగ ప్రస్థానం 1987 మే 2న నాటి కల్వేర్ రెవెన్యూ విభాగంలో ప్రారంభమైంది. అక్కడ తన విధులను సమర్థవంతంగా నిర్వహించిన అనంతరం, 1993లో సిద్దిపేటలోని కమర్షియల్ టాక్స్ శాఖలో టైపిస్టుగా బాధ్యతలు చేపట్టారు. విధి నిర్వహణలో నిబద్ధత, నిక్కచ్చిగా పనిచేసే తత్వంతో అంచెలంచెలుగా ఎదుగుతూ నేడు గెజిటెడ్ అధికారి స్థాయికి చేరారు. శాఖాపరమైన విధుల్లో ఎక్కడా రాజీపడకుండా పనిచేస్తూనే, తన చుట్టూ ఉన్న ఉద్యోగుల సమస్యల పరిష్కారం కోసం గళమెత్తడం ఆయన ప్రత్యేకత.

### ఉద్యమ సమరంలో టీజేఏసీ సారథి

ఉద్యోగ వర్గాల్లో సుధాకర్ నాయకత్వ లక్షణాలు ప్రత్యేక గుర్తింపు తెచ్చిపెట్టాయి. తెలంగాణ నాన్ గెజిటెడ్ ఆఫీసర్స్ అసోసియేషన్ మెదక్ జిల్లా కార్యదర్శిగా సుదీర్ఘకాలం పనిచేసి ఉద్యోగుల సంక్షేమం, హక్కుల రక్షణ కోసం విశేషంగా శ్రమించారు. ఇక తెలంగాణ ప్రత్యేక రాష్ట్ర సాధన ఉద్యమ కాలంలో ప్రొఫెసర్ కోదండరాం నేతృత్వంలో ఏర్పాటైన తెలంగాణ రాజకీయ జాయింట్ యాక్షన్ కమిటీ మెదక్ జిల్లా కన్వీనర్‌గా అత్యంత బాధ్యతాయుతమైన పాత్ర పోషించారు. ఉద్యోగులు, విద్యార్థులు, మేధావులు, సామాన్య ప్రజానీకాన్ని ఏకతాటిపైకి తెచ్చి మెదక్ గడ్డపై ధూంధాంలు, సహాయ నిరాకరణ, చారిత్రక సకల జనుల సమ్మె విజయవంతం కావడంలో కీలక సమన్వయకర్తగా వ్యవహరించారు.



### దళిత, బహుజన విముక్తి కోసం అడుగులు

సుధాకర్ ప్రస్థానంలో మరో ఉజ్వలమైన కోణం ఆయన సామాజిక నిబద్ధత. గత 25 సంవత్సరాలుగా దళిత, బడుగు బలహీన వర్గాల హక్కుల పరిరక్షణ కోసం ఆయన నిరంతరం పనిచేస్తున్నారు. బాబాసాహెబ్ డాక్టర్ బీఆర్ అంబేద్కర్ ఆశయాల సాధనకు, సమాజంలో నెలకొన్న అసమానతలను రూపుమాపడానికి దళిత సంఘాల వేదికలపై తన గళాన్ని బలంగా వినిపించారు. బడుగు వర్గాల విద్య, ఉపాధి, ఆత్మగౌరవ పోరాటాల్లో నిస్వార్థంగా భాగస్వామ్యమవుతూ ఎందరో యువకులకు మార్గదర్శిగా నిలిచారు.





### నేటి తరానికి ఆదర్శ ప్రాయం

సమాజ సేవలో ముందుంటూనే తన కుటుంబాన్ని సైతం ఉన్నత విద్యా ప్రమాణాలతో తీర్చిదిద్దారు. ఆయన పెద్ద కుమారుడు జెల్ల హర్ష సాయి గ్లోబల్ టెక్నాలజీ దిగ్గజం మైక్రోసాఫ్ట్ లో కమ్యూనిటీ ఎంగేజ్‌మెంట్ మేనేజర్‌గా పనిచేస్తుండగా, కోడలు మనస్విని భాస్కర్ అంతర్జాతీయ ఈకామర్స్ దిగ్గజం అమెజాన్ లో ఎస్ పీఎస్ ఆపరేషన్స్ మేనేజర్‌గా విధులు నిర్వర్తిస్తున్నారు. రెండో కుమారుడు ఆధ్యాత్మిక్ ప్రస్తుతం ఆస్ట్రేలియాలో ఉన్నత విద్య అభ్యసిస్తున్నారు. నిబద్ధత గల ప్రభుత్వ అధికారిగా, తెలంగాణ ఉద్యమ సారథిగా, పాతికేళ్ల పాటు సామాజిక న్యాయం కోసం నిలబడిన ఉద్యమకారుడిగా జెల్ల సుధాకర్ సాగించిన ఈ సుదీర్ఘ సేవా ప్రస్థానం నేటి యువ ఉద్యోగులకు, సమాజ శ్రేయోభిలాషులకు ఎంతగానో స్ఫూర్తిదాయకం.

# ఉద్రిక్తతకు దారి తీసిన యువకుడి ఆత్మహత్య!



## పోలీసుల వేధింపులతోనే ఆత్మహత్య చేసుకున్నాడని బంధువుల ఆరోపణ

- న్యాయం చేయాలంటూ జాతీయ రహదారిపై బైఠాయింపు
- ఆందోళనకు మద్దతుగా ఎమ్మెల్యేలు చింత ప్రభాకర్, మాణిక్ రావు

సంగారెడ్డి జిల్లా కోహిర్ మండలం బిలాల్‌పూర్ గ్రామానికి చెందిన బీఆర్ఎస్ కార్యకర్త గూళ్ల శేఖర్ ఆత్మహత్య ఘటన జహీరాబాద్‌లో ఉద్రిక్తతకు దారితీసింది. ఓ బంగారు ఆభరణాల చోరీ కేసు విచారణలో భాగంగా పోలీసులు శేఖర్‌ను అదుపులోకి తీసుకున్నారని, విచారణ పేరుతో పోలీసులు కొట్టడంతో తీవ్ర మనస్తాపానికి గురై ఆత్మహత్యకు పాల్పడ్డాడని కుటుంబ సభ్యులు, బంధువులు ఆరోపించారు. శేఖర్ మృతితో బిలాల్‌పూర్‌లో విషాదఛాయలు అలుముకున్నాయి. పోలీసుల వేధింపులపై సమగ్ర విచారణ జరిపి, బాధ్యులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తూ కుటుంబ సభ్యులు, బంధువులు జహీరాబాద్‌లో ఆందోళనకు దిగారు. జాతీయ రహదారిపై బైఠాయించడంతో కొంతసేపు ఉద్రిక్త పరిస్థితి నెలకొంది. ఆందోళనకు మద్దతుగా బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు చింత ప్రభాకర్, మాణిక్‌రావు పాల్గొన్నారు. శేఖర్ కుటుంబానికి న్యాయం చేయాలని, ఘటనపై పూర్తిస్థాయి విచారణ చేపట్టాలని వారు డిమాండ్ చేశారు. పోలీసులపై వచ్చిన ఆరోపణలు నిజమైతే బాధ్యులపై చర్యలు తీసుకోవాలని కోరారు.

జహీరాబాద్, సెప్టెంబర్ 29 (సిరి న్యూస్):

### "అధికారమదంతో భయభ్రాంతులకు గురి చేస్తున్నారు"

ఈ సందర్భంగా ఎమ్మెల్యేలు చింత ప్రభాకర్, మాణిక్ రావు మాట్లాడుతూ అధికారాన్ని అడ్డం పెట్టుకుని బీఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలను పోలీసులు భయభ్రాంతులకు గురిచేస్తున్నారని ఆరోపించారు. "అధికారం ఎవరికీ శాశ్వతం కాదు.. పోలీసులు అతిగా వ్యవహరించడం మంచిది కాదు. శేఖర్ కుటుంబానికి న్యాయం జరిగే వరకు అండగా ఉంటాం" అని అన్నారు. శేఖర్ మృతిపై సమగ్ర విచారణ జరిపి వాస్తవాలను వెలుగులోకి తీసుకురావాలని డిమాండ్ చేశారు.

### పోలీసుల చర్యలపై విమర్శలు

చట్టాన్ని పరిరక్షిస్తూ సామాన్యుడికి న్యాయం చేయాల్సిన పోలీసులు ఆత్మహత్య చేసుకునే పరిస్థితి కల్పించారని ఆరోపణలు రావడం శోచనీయం. జహీరాబాద్ ఎస్సై కఠినమైన చర్యలు తీసుకోవడం వల్లే బాధితుడు భయభ్రాంతులకు గురయ్యాడని మృతుని కుటుంబీకులు ఆరోపిస్తున్నారు. కొందరు పోలీసుల చర్యల వల్ల ఆ శాఖ అప్రతిష్ట పాలవుతుందని విమర్శలు వినిపిస్తున్నాయి. ప్రజా ప్రతినిధులు, ప్రజలు పోలీస్ స్టేషన్ ముందే ధర్నాలకు దిగడం ఆ శాఖ పనితీరుకు నిదర్శనమని పలువురు విమర్శిస్తున్నారు. ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి బాధితులకు న్యాయం చేయాలని డిమాండ్ చేస్తున్నారు.





# దసరాలోపు డివిజన్ పూర్తిస్థాయిలో ఏర్పాటు చేయాలి

- లేని పక్షంలో కొట్లట తప్పదు
- రామాయంపేట డివిజన్‌ను ఎందుకు కొనసాగించడం లేదు?
- కాంగ్రెస్ ప్రభుత్వం చేతగాని తనంతోనే డివిజన్ సమస్య మళ్ళీ మొదటికి వచ్చింది
- మా హాయంలోనే రెవెన్యూ డివిజన్ తెచ్చాం
- డివిజన్ వచ్చాక ఎందుకు కొనసాగించడం లేదు?
- దసరా తర్వాత మలి విడత ఉద్యమం.
- మాజీ డిప్యూటీ స్పీకర్ పద్మా దేవేందర్‌రెడ్డి

**రామాయంపేట, సెప్టెంబర్ 29 (సిరి న్యూస్)** రామాయంపేట రెవెన్యూ డివిజన్‌ను కాంగ్రెస్ ప్రభుత్వం ఎందుకు కొనసాగించడం లేదని మాజీ డిప్యూటీ స్పీకర్ ఎం. పద్మా దేవేందర్‌రెడ్డి ప్రశ్నించారు. మంగళవారం రామాయంపేటలోని బీఆర్ఎస్ కార్యాలయంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆమె మాట్లాడారు. బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో రామాయంపేట ప్రజల కోరిక మేరకు ఏర్పాటు చేసిన రెవెన్యూ డివిజన్‌ను ప్రస్తుత ప్రభుత్వం కొనసాగించకపోవడం పట్ల అభ్యంతరం వ్యక్తం చేశారు. బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో రామాయంపేట ప్రజల కోరిక మేరకు అప్పటి మంత్రి హరీష్ దృష్టికి డివిజన్ ఏర్పాటు అంశాన్ని తీసుకెళ్లామని తెలిపారు. హరీశ్‌రావు ఈ విషయాన్ని అప్పటి ముఖ్యమంత్రి కేసీఆర్ దృష్టికి తీసుకెళ్లారని చెప్పారు. 2023 ఆగస్టులో మెదక్‌లో జరిగిన బహిరంగ సభలో రామాయంపేట రెవెన్యూ డివిజన్‌తో పాటు డిగ్రీ కళాశాల ఏర్పాటును కేసీఆర్ ప్రకటించారని





గుర్తుచేశారు. కేసీఆర్ డివిజన్ ఏర్పాటును ప్రకటించిన వెంటనే అప్పటి వైద్య, ఆరోగ్యశాఖ మంత్రి హరీశ్‌రావుతో కలిసి రామాయంపేట రెవెన్యూ డివిజన్‌ను ప్రారంభించామని తెలిపారు. ఇన్‌చార్జి ఆర్డీఓను నియమించి ఆర్డీఓ కార్యాలయాన్ని కూడా ప్రారంభించామని చెప్పారు. అయితే మూడు నెలలకే ఇన్‌చార్జి ఆర్డీఓను తొలగించడంతో డివిజన్ కార్యకలాపాలు నిలిచిపోయాయని పేర్కొన్నారు. రామాయంపేటతో పాటు పరిసర ప్రాంతాల ప్రజలకు పరిపాలనా సేవలు అందుబాటులో ఉండేందుకు రెవెన్యూ డివిజన్ కొనసాగింపు అవసరమని అన్నారు. రెవెన్యూ, పరిపాలనా పనుల కోసం ప్రజలు దూర ప్రాంతాలకు వెళ్లాల్సిన పరిస్థితి లేకుండా అవసరమైన సిబ్బందిని నియమించి ఆర్డీఓ కార్యాలయాన్ని పూర్తిస్థాయిలో నిర్వహించాలని డిమాండ్ చేశారు.కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత రామాయంపేట రెవెన్యూ డివిజన్ కొనసాగింపుపై ఎందుకు నిర్ణయం తీసుకోవడం లేదని ప్రశ్నించారు. గతంలో ఏర్పాటు చేసిన డివిజన్‌ను కొనసాగించేందుకు ప్రభుత్వం తక్షణమే చర్యలు చేపట్టాలని కోరారు. ప్రజల ఆకాంక్షను దృష్టిలో ఉంచుకుని పరిపాలనా సౌలభ్యం కల్పించాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందన్నారు.రామాయంపేట రెవెన్యూ డివిజన్ కొనసాగింపుపై ప్రభుత్వం వెంటనే స్పష్టమైన నిర్ణయం తీసుకోవాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం స్పందించి డివిజన్‌ను కొనసాగించేందుకు చర్యలు చేపట్టకపోతే దసరా తర్వాత మలి విడత ఉద్యమాన్ని మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు.ఈ సమావేశంలో మాజీ మున్సిపల్ చైర్మన్ పల్లె జితేందర్‌గౌడ్,పీఏసీఎస్ చైర్మన్ బాదే చంద్రం,మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ పుట్టి విజయలక్ష్మి,నాయకులు సుప్రభాతరావు, ఉమామహేశ్వర్, శ్రీకాంత్ సాగర్, అస్నుద్దీన్, దోమకొండ శ్రీను, గణపురం కృష్ణగౌడ్, రొయ్యల నవీన్, మద్దెల రమేష్, కన్నాపురం కృష్ణగౌడ్, పోచమ్మన ఐలయ్య, మార్కు దత్తు సాగర్, పుట్టి సిద్ధ రాములు, బసనపల్లి శ్రీనివాస్, కన్నాపురం సందీప్ తదితరులు పాల్గొన్నారు.






# జేఎన్‌టీయూలో ర్యాగింగ్ కలకలం





- జూనియర్ విద్యార్థిపై సీనియర్ల దాడి
- మెడకు తీవ్రగాయం.., ఆసుపత్రికి తరలింపు
- ప్రిన్సిపాల్ తీరుపై విద్యార్థుల ఆగ్రహం
- జాతీయ రహదారిపై రాస్తారోకో
- సీఐ, ప్రిన్సిపాల్‌లు నచ్చజెప్పడంతో ఆందోళన విరమణ
- ఇద్దరు సీనియర్ విద్యార్థుల సస్పెండ్

**జోగిపేట, సెప్టెంబర్ 29, (సిరి న్యూస్):** ర్యాగింగ్‌ను అరికట్టేందకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటున్నా, విద్యాసంస్థల్లో అవగాహన కల్పిస్తున్నా అక్కడక్కడ ఇంకా విద్యార్థులను వెంటాడుతూనే ఉంది. యూనివర్సిటీ స్థాయిలోనే ఈ మద్య కాలంలో సీనియర్స్ జూనియర్స్‌ను ర్యాగింగ్ చేయడం అలవాటుగా మారిపోయింది. ర్యాగింగ్‌పై కఠిన చర్యలున్నప్పటికిని విద్యార్థుల్లో మార్పు రావడంలేదు. సంగారెడ్డి జిల్లా చౌటకూరు మండలం సుల్తాన్‌పూర్ జేఎన్‌టీ యూ కళాశాలలో సోమవారం ఈఈఈ ద్వితీయ సంవత్సరం చదువుతున్న రుత్వీక్ అనే విద్యార్థిని ర్యాగింగ్ పేరుతో జేఎన్‌టీయూ కళాశాలలో నాల్గవ సంవత్సరం చదువుతున్న కార్తీక్, మహాదేవ్‌తేజ్‌లు దాడి చేసి తీవ్రంగా గాయపరిచారు. ఒక దశలో ఆ విద్యార్థి గొంతు వద్ద ఏర్పడిన గాయం కారణంగా ఊపిరిపీల్చుకోవడం కూడా ఇబ్బందిగా మారింది. వెంటనే అంబులెన్స్‌లో సంగారెడ్డి ఆసుపత్రికి తరలించడంతో ప్రాణాపాయం నుంచి తప్పించుకోగలిగారని ప్రత్యక్ష సాక్షులు చెబుతున్నారు.

## ప్రిన్సిపాల్ పట్టించుకోలే...

ద్వితీయ సంవత్సరం విద్యార్థి రుత్విక్‌పై హత్యాయత్నం చేసే స్తాయిలో సీనియర్ విద్యార్థులు దాడికి పాల్పడినట్లు విద్యార్థులు జేఎన్‌టీయు ప్రిన్సిపాల్ విశ్వనాథ్ రాజుకు ఫిర్యాదు చేసినా ఎటువంటి చర్యలు తీసుకోకపోగా, వారిని కనీసం మందలించే ప్రయత్నం చేయకపోవడంతో విద్యార్థులు తీవ్ర స్థాయిలో ఆగ్రహం వ్యక్తం చేసారు. మంగళవారం భాదితుడి తల్లిదండ్రులు వచ్చి ప్రిన్సిపాల్‌ను ప్రశ్నించారు. వారిపై చర్యలు తీసుకోవాలని, తాను పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేస్తానని హెచ్చరించారు.

## రాస్తారోకోకు దిగిన విద్యార్థిని, విద్యార్థులు

విద్యార్థి రుత్విక్‌పై రాగింగ్ పేరుతో దాడి చేసినా ప్రిన్సిపాల్ పట్టించుకోనందుకు నిరసనగా మంగళవారం ఏబీవీపీ ఆధ్వర్యంలో నాందేడ్ అకోలా రహదారిపై ఆందోళనకు దిగాను. జోగిపేట-సంగారెడ్డి, హైద్రాబాద్ వెళ్లే దారిలో వాహనాలు ఎక్కడికక్కడే నిలిచిపోయాయి. దీంతో చాలా సేపటి వరకు ప్రయాణీకులు నిరీక్షించాల్సి వచ్చింది. రుత్విక్‌పై దాడి చేసిన వారిపై చర్యలు తీసుకోవాలని, వీ వాంట్ జస్టిస్ అంటూ నినాదాలు చేసారు. ప్రిన్సిపాల్‌కు వ్యతిరేకంగా కూడా నినాదాలు చేసారు. విద్యార్థులు ఆందోళనకు దిగిన విషయం తెలుసుకున్న జోగిపేట సీఐ అనీల్‌కుమార్, పుల్కల్ ఎస్‌ఐ, పోలీసు సిబ్బందిచే జేఎన్‌టీయు వద్దకు చేరుకొని ఆందోళనను విరమింపజేసేందుకు చాలా సేపు శ్రమించాల్సి వచ్చింది. దాడి చేసిన వారిపై చర్యలు తీసుకుంటామని హామీ ఇవ్వడంతో విద్యార్థులు రాస్తారోకోను విరమించారు.

## ఇద్దరు విద్యార్థులను సస్పెండ్ చేసాం: ప్రిన్సిపాల్ విశ్వనాథ్‌రాజు

విద్యార్థులు ఆందోళన చేపడుతున్నట్లు తెలుసుకొని గేట్ వద్దకు ప్రిన్సిపాల్ విశ్వనాథ్ రాజు చేరుకున్నారు. విద్యార్థులకు నచ్చజెప్పే ప్రయత్నం చేసారు. వెంట తెచ్చుకున్న విద్యార్థుల సస్పెండ్ ఉత్తర్వు కాపీని చదివి వినిపించారు. సోమవారం జరిగిన సంఘటనకు సంబంధించి విచారణ జరిపించగా ద్వితీయ సంవత్సరం విద్యార్థిపై కార్తీక్, మహాదేవ్ తేజ్‌లు దాడికి పాల్పడినట్లుగా తేలడంతో వెంటనే ఆ ఇద్దరు విద్యార్థులను సస్పెండ్ చేస్తున్నట్లు ప్రిన్సిపాల్ ప్రకటించారు. వీరిద్దరూ క్యాంపస్‌లో జరిగే ఏ కార్యక్రమాలకు హాజరు కాకపోవడంతో పాటు తరగతులకు కూడా రాకూడదని ఆయన స్పష్టం చేసారు. తదుపరి ఉత్తర్వుల వరకు సస్పెన్షన్ కొనసాగుతుందని ఆయన తెలిపారు.

## సస్పెండ్ చేస్తే మళ్లీ వస్తారు...

దాడి చేసిన విద్యార్థులను సస్పెండ్ చేస్తున్నట్లు ప్రిన్సిపాల్ విశ్వనాథ్ రాజు ప్రకటించినా విద్యార్థులు సంతృప్తి చెందకపోగా తీవ్ర అభ్యంతరం తెలిపారు. సస్పెండ్ చేస్తే వారు తిరిగి కొన్ని రోజుల తర్వాత మళ్లీ వస్తారని, వారిని పూర్తిగా రాకుండా నిషేదించాలని పట్టుబట్టారు. అందుకు ప్రిన్సిపాల్ సమాధానం ఇస్తూ సంఘటన విషయమై పూర్తి స్థాయిలో నివేదిక వచ్చిన తర్వాత తదుపరి చర్యలుంటాయని, ఒకేసారి వారిని పూర్తి స్థాయిలో నిషేదించలేమని, దానికి కొన్ని నిబంధనలున్నాయని ప్రిన్సిపాల్ స్పష్టం చేసారు.

## కేసులు నమోదు కాలేదు...

జెన్‌టీయూ కళాశాలలో రుత్విక్ అనే విద్యార్థిపై ఇద్దరు సీనియర్ విద్యార్థులు దాడికి పాల్పడినదానికి సంబంధించి ఎలాంటి కేసులు నమోదు కాలేదని పుల్కల్ ఎస్‌ఐ 'సిరి'కి తెలియజేసారు. ఇరు వర్గాలకు చెందిన వారు సామరస్య పూర్వకంగా చర్చలు జరుపుకొని కేసులు పెట్టుకునేందుకు ముందుకు రాకపోవడంతో ఈ ఘటనకు సంబందించి ఎటువంటి కేసులు నమోదు కాలేదని ఎస్‌ఐ విశ్వజన్ స్పష్టం చేసారు.











# కొత్తది నిర్మించారు పాతది వదిలేశారు!

## కోట్లతో కొత్త ఆసుపత్రి.. కూల్చని పాత భవనం

- హత్నూర మండలం దౌల్తాబాద్ ప్రభుత్వ ఆసుపత్రిలో వింత పరిస్థితి
- కోట్లాది రూపాయల ప్రజాధనంతో కొత్త భవనం నిర్మాణం పూర్తి
- శిథిలావస్థలోనే దర్శనమిస్తున్న పాత ఆసుపత్రి భవనం
- తలుపులు, కిటికీలు ఊడదీసి ప్రమాదకరంగా వదిలేసిన వైనం
- ఆసుపత్రి చుట్టూ పిచ్చిమొక్కలు, విషపురుగుల సంచారం
- పాములు, కోతులకు నిలయంగా మారిన పాత భవనం
- మంత్రి దామోదర ఆదేశించినా కదలని అధికారులు
- డీఎంహెచ్ఓ, పీఆర్ ఏఈ, ఎంఈఓ తనిఖీలు చేసినా కానరాని పురోగతి

(మహమ్మద్ జావేద్)
(హత్నూర, సిరి న్యూస్): సంగారెడ్డి జిల్లా హత్నూర మండలం దౌల్తాబాద్ కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో అధికారుల నిర్లక్ష్యం రోగుల ప్రాణాల మీదకు తెస్తోంది. ప్రజాధనంతో కోట్ల రూపాయలు వెచ్చించి సకల హంగులతో నూతన ప్రభుత్వ ఆసుపత్రి భవనాన్ని నిర్మించినప్పటికీ.. దాని ముందే ఉన్న ప్రమాదకర పాత భవనాన్ని ఇప్పటికీ కూల్చివేత చేయకపోవడంపై స్థానిక ప్రజలు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. కొత్త ఆసుపత్రిలో వైద్య సేవలు ప్రారంభమై రోగులు, గర్భిణులు, బాలింతలు పెద్ద సంఖ్యలో వస్తున్నప్పటికీ, సరిగ్గా ప్రవేశ ద్వారం ముందే శిథిలావస్థకు చేరిన పాత భవనం యమపాశంలా వేలాడుతోంది.

### పాములు, కోతులకు స్థావరం

పాత భవనంలోని తలుపులు, కిటికీలను ఎప్పుడో తొలగించి కేవలం పెచ్చులు ఊడుతున్న పెళుసు గోడలు, పైకప్పును అలాగే వదిలేశారు. ఆసుపత్రి ప్రాంగణమంతా ముళ్లకంపలు, పిచ్చిమొక్కలు, దట్టమైన గడ్డి ఏపుగా పెరిగిపోయింది. దీంతో ఈ శిథిల కట్టడం విష కీటకాలు, పాములు, తేళ్లకు సురక్షిత స్థావరంగా మారింది. మరోవైపు కోతుల గుంపులు ఈ శిథిల గోడలపై తిష్టవేసి ఆసుపత్రికి వచ్చే రోగులు, సహాయకులపై దాడులకు తెగబడుతున్నాయి. వర్షాకాలం కావడంతో పాత గోడలు పూర్తిగా నీటితో నానిపోయి, ఏ క్షణాన ఎవరి నెత్తిన కూలిపడుతుందోనని రోగులు భయంతో వణికిపోతున్నారు.

### ఆరోగ్యశాఖ మంత్రే ఆదేశించినా..

నూతన ఆసుపత్రి భవనాన్ని రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ చేతుల మీదుగా అట్టహాసంగా ప్రారంభించారు. ఆ సందర్భంలో మంత్రి స్వయంగా పరిశీలించి, కొత్త ఆసుపత్రి ప్రాంగణం ముందు నిరుపయోగంగా, ప్రమాదకరంగా ఉన్న పాత భవనాన్ని వెంటనే డిస్మెంట్ల చేయాలని అధికారులకు స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. అయితే మంత్రి చెప్పిన ఆదేశాలను సైతం స్థానిక అధికారులు బుట్టదాఖలు చేయడం వారి నిర్లక్ష్య వైఖరికి అద్దం పడుతోంది.

### మాటలకే పరిమితమైన అధికారుల హామీలు..

గతంలో ఈ ప్రమాదకర పరిస్థితిపై పత్రికల్లో కథనాలు ప్రచురితమైనప్పుడు అధికార యంత్రాంగం కొంత హడావుడి చేసింది. ఎంఈఓ, పంచాయతీరాజ్ ఏఈ అధికారుల బృందం క్షేత్రస్థాయి పరిశీలన జరిపి త్వరలోనే కూల్చివేతలు చేపడతామని ప్రగల్భాలు పలికారు. ఆ తర్వాత జిల్లా వైద్యారోగ్య శాఖ అధికారి సైతం సందర్శించి పనులు చేపడతామని హామీ ఇచ్చారు. కానీ నెలలు, ఏళ్లు గడుస్తున్నా ఆ హామీలు కాగితాలకే పరిమితమయ్యాయి తప్ప ఆచరణలో ఒక్క అడుగు కూడా ముందుకు పడలేదు. అధికారుల స్పందన కేవలం ప్రకటనలకే పరిమితమైందనే విమర్శలు వెల్లువెత్తుతున్నాయి.



### తక్షణమే పార్కింగ్ స్థలంగా మార్చాలి

పెను ప్రమాదం జరిగి నిండు ప్రాణాలు గాల్లో కలవకముందే జిల్లా యంత్రాంగం నిద్రమత్తు వీడాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు. శిథిలావస్థలో ఉన్న పాత ఆసుపత్రి భవనాన్ని తక్షణమే ప్రొక్లెయినర్లతో కూల్చివేసి ఆ స్థలాన్ని శుభ్రం చేయాలి. అక్కడ పెరిగిన పిచ్చిమొక్కలు, ముళ్లకంపలను తొలగించి, రోగుల వాహనాల పార్కింగ్ స్థలంగా లేదా రోగుల బంధువులు వేచి ఉండే షెల్టర్‌గా అభివృద్ధి చేస్తే ఆసుపత్రికి ఎంతో ప్రయోజనకరంగా ఉంటుందని ప్రజలు సూచిస్తున్నారు. ఇప్పటికైనా జిల్లా కలెక్టర్ స్పందించి యుద్ధప్రాతిపదికన చర్యలు తీసుకోవాలని హత్నూర మండల ప్రజలు కోరుతున్నారు.